మొక్కలకు నీరందించాలి

పొనికి మొక్కను పరిశీలిస్తున్న ఎంపీడీవో రమేశ్

మామడ, ఫిబ్రవరి 5 : క్రమం తప్పకుండా మొక్కలకు నీరు అందించాలని ఎంపీడీవో రమేశ్ అన్నారు. సోమవారం మండలంలోని లింగాపూర్ గ్రామంలోని పొనికి వనం,గ్రామ పంచాయతీ నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లక్ష్యం మేర నర్సరీల్లో మొక్కలు పెంచాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎన్.రాణి, ఫీల్డ్ అసిస్టెంట్ నవీన్ తదితరులు ఉన్నారు.

భైంసాలో ఇద్దరి ఆత్మహత్య

భైంసా, ఫిబ్రవరి, 5: పట్టణంలోని గడ్డెన్నవాగు ప్రాజెక్టులో దూకి ఒకరు, ఇంట్లో ఉరేసుకొని మరొకరు సోమవారం ఆత్మహత్య చేసుకున్నారు. ఎస్ఐ అమోస్ తెలిపిన ప్రకారం.. కుంట ప్రాంతానికి చెందిన అహ్మద్ (30) స్థానికంగా లేబర్ పని చేసుకుంటుండగా భార్య భర్తల మధ్య డబ్బు విషయమై గొడవ కారణంగా అహ్మద్ ఇంటి నుంచి వెళ్లి గడ్డెన్నవాగు ప్రాజెక్టు నీటిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచార మివ్వగా వారు చేరుకొని మృతదేహాన్ని వెలికి తీయించే పనిలో ఉన్నారు. అలాగే మర్వాడీ గల్లికి చెందిన శంకర్ (30) కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈక్రమంలో సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రింటర్ అందజేత

దిలావర్‌పూర్, ఫిబ్రవరి 5: మండలంలోని సాంగ్వీ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల అవసరాల కోసం సోమవారం మాజీ సర్పంచ్ అచ్యుత్‌రావు పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఉపాధ్యాయులు మురళీమనోహన్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319429-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

అర్జీలను త్వరగా పరిష్కరించాలి

- కలెక్టర్ అశిష్ సంగ్వాన్
- అర్జీల పరిష్కారంలో జాప్యంపై ఆగ్రహం
- శాఖల వారీగా సమీక్ష

మాట్లాడుతున్న కలెక్టర్ అశిష్ సంగ్వాన్

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 5: ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను త్వరగా పరిష్కరించడంలో విఫలమవుతున్న అధికారులపై కలెక్టర్ అశిష్ సంగ్వాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజా ఆర్జీల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఇప్పటివరకు ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలు ఆన్‌లైన్‌లో నమోదైన వారి సంఖ్యను తెలుసుకున్న కలెక్టర్ విద్యాశాఖ, డీఆర్‌డీవో, మున్సిపల్, ఎస్సీ డెవలప్‌మెంట్, తదితర శాఖల్లో పెండింగ్ ఎక్కువగా ఉన్నాయని వాటిని ఎప్పటిలోగా పరిష్కరిస్తారో తెలుపాలని అధికారులను ఆదేశించారు. ఇదిలా ఉండగా ప్రజావాణికి పెద్ద ఎత్తున ఆర్జీదారులు రావడంతో కలెక్టర్ కార్యాలయం జనాలతో సందడిగా కన్పించింది. మొత్తం ప్రజావాణికి 47 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, ఫైజన్ అహ్మద్‌లు పాల్గొన్నారు.

● నూలి పురుగుల నివారణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

ఈనెల 12, 19 తేదీల్లో నిర్వహించే నూలి పురుగుల నివారణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో నూలి పురుగుల నివారణపై వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు నూలి పురుగు నివారణ మాత్రలను వేస్తామని తెలిపారు. మొత్తం 1,91,713 మంది విద్యార్థులకు ఈ మాత్రలను వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. మాత్రల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మొదటగా 12న వేయాలని, ఆ తర్వాత మిగిలిన వారికి 19న వేసేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజన్‌అహ్మద్, జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది శ్రీనివాస్, రాజేందర్‌లు పాల్గొన్నారు.

నెగ్గిన ఖానాపూర్ మున్సిపల్ అవిశ్వాసం

- 12 మందికి గాను 9 మంది కౌన్సిలర్ల మద్దతు
- చైర్మన్ ఎంపికపై చర్చలు

చేతులు ఎత్తి అవిశ్వాసానికి మద్దతు తెలుపుతున్న మున్సిపల్ కౌన్సిలర్లు

ఖానాపూర్, ఫిబ్రవరి 5 : ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లపై పలువురు కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఆర్డీవో రత్నకళ్యాణి అధ్యక్షతన జరిగిన అవిశ్వాస సమావేశానికి 12 మంది కౌన్సిలర్లు ఉండగా 9 మంది కౌన్సిలర్లు హాజరైయ్యారు. అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 9 మంది కౌన్సిలర్లు అనుకూలంగా మద్దతు తెలిపారు. మిగితా ముగ్గురు కౌన్సిలర్లు సమావేశానికి గైర్హాజయ్యారు. ఇందులో బీఆర్ఎస్ కౌన్సిలర్లు 4, కాంగ్రెస్ 4, బీజేపీ 1 ఉన్నారు. ఆరు నెలల క్రితం కలెక్టర్‌కు అవిశ్వాసంపై ఫిర్యాదు చేయడంతో పలు కారణాలతో రెండు సార్లు వాయిదా పడింది. మూడోసారి అవిశ్వాసం నెగ్గడంతో కౌన్సిలర్లు మున్సిపాలిటీని మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామన్నారు. అనంతరం నాయకులతో కలిసి కౌన్సిలర్లు జగన్నాథ్ చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. కాగా చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికపై కౌన్సిలర్లు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

● చైర్మన్‌గా సత్యంకు అవకాశం

ఖానాపూర్ మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ రాజురా సత్యంను చైర్మన్‌గా ఎన్నుకోనున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కీలక పాత్ర వహించిన ఆయన చైర్మన్ అభ్యర్థిగా కౌన్సిలర్లు నిర్ణయించనున్నారు. అవిశ్వాసం నెగ్గిన అనంతరం రాజురా సత్యంను చైర్మన్‌గా ఎన్నుకునేందుకు కౌన్సిలర్లు సంసిద్ధంగా ఉన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

భైంసా, ఫిబ్రవరి, 5 : పట్టణంలోని పేకాడుతున్న ఎనిమిది మంది పేకాట రాయుళ్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రాజారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని గోపాల్‌నగర్‌లో ఫారెస్టు కార్యాలయం దగ్గర్లో ఒక ఇంట్లో గుట్టుగా జూదం ఆడుతున్నారని పక్కా సమాచారంతో 8 మంది జూదరులను పట్టుకొని వారి వద్ద నుంచి రూ. 70,230 ల నగదును, 8 సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. అంతేగాకుండా ఈనెల 2 న మట్కా నిర్వహిస్తున్నారన్న సమాచారంతో బీప్ మార్కెట్ ఏరియాలో కాంపెల్లి రాజును అదుపులోకి తీసుకొని విచారించగా తన అన్ని వివరాలు సహచరుడు సయ్యద్ జాబీర్ సమాచారంతో మట్కా నిర్వహిస్తాడని ఒప్పుకున్నారన్నారు. అతని వద్ద నుంచి రూ.2,840 లు, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టణంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగితే తన దృష్టికి తీసుకవస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- అసెంబ్లీ కన్వీనర్ సాయినాథ్
- ముథోల్‌లో గావ్‌చలో అభియాన్ కార్యక్రమం

మాట్లాడుతున్న అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్

ముథోల్, ఫిబ్రవరి, 5 : గావ్‌చలో అభియాన్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి విజయవంతం చేయాలని అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ముథోల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మండల బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గావ్‌చలో అభియాన్ కార్యక్రమం ద్వారా 10 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరే విధంగా గ్రామాల్లో గడప గడపకు వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఆదిలాబాద్ గడ్డపై బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు అభిమానులు పని చేయాలని కోరారు. గావ్‌చలో అభియాన్ మండల కన్వీనర్ దేవోజీ భూమేష్, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ముత్యం రెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ నర్సారెడ్డి, మాజీ జడ్పీటీసీ లక్ష్మీ నర్సాగౌడ్, మండలాధ్యక్షుడు కోరి పోతన్న, మండల ఇన్‌చార్జి తాటివార్ రమేశ్, మాజీ ఉపసర్పంచ్ మోహన్ యాదవ్, మండల నాయకులు మోహన్ రెడ్డి, పోతన్న, ధర్మపురి శ్రీనివాస, సప్పటోళ్ల పోతన్న, జీవన్, సాయినాథ్, ఆయా గ్రామాల బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

● ప్రజలను చైతన్యం చేసేందుకే గావ్ ఛలో అభియాన్: ఎమ్మెల్యే

సోన్, ఫిబ్రవరి 5: కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి చైతన్యం చేసేందుకే బీజేపీ గావ్ చలో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం నిర్మల్ మండలంలోని తల్వేద గ్రామంలోని గావ్‌చలో కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బీజేపీ అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనిల్, మాజీ ఎమ్మెల్యే నల్లా ఇంద్రకరణ్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్‌రెడ్డి, నాయకులు అయ్యన్నగారి భూమయ్య, రావుల రాంనాథ్, మండలాధ్యక్షుడు తొకల అనిల్, నాయకులు నరేందర్, జమాల్, భూపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

● ఆరు పథకాలను అమలు చేయాలి

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 5: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు హామీలిచ్చిన ఆరు పథకాలు అమలు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు గీతారెడ్డి అన్నారు. సోమవారం నిర్మల్‌లో మహిళా మోర్చా సమావేశాన్ని నిర్వహించారు. మహిళలకు ఉచిత ప్రయాణం హర్షనీయమైన ప్పటికీ బస్సుల సంఖ్యను పెంచాల న్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు కోసం మహిళా కార్యకర్తలు కష్టపడి పని చేయాలని కోరారు.

పరస్పర సహకారంతో పనిచేయాలి

సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ

- ఎస్పీ డా.జానకి షర్మిల

నిర్మల్ చైన్‌గేట్, ఫిబ్రవరి 5 : రాబోయే పార్లమెంటు ఎన్నికలు నిష్పక్షపాతంగా స్వేచ్ఛా వాతావరణం కల్పించడానికి పరస్పర సహకారంతో పనిచేయాలని ఎస్పీ డా. జానకి షర్మిల అన్నారు. తెలంగాణ జిల్లా పోలీసు అధికారులతో నాందేడ్ జిల్లా కేంద్రంలో బార్డర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నాందేడ్ రేంజ్ డీఐజీ శశికాంత్ మహావార్కర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ, రాబోయే పార్లమెంటు ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. సరిహద్దు మార్గంలో సమాచార వ్యూహం అమలు చేయడానికి సరిహద్దు పోలీసులు ఈ రోజు నుంచే సంసిద్ధం కావాలన్నారు. రెండు రాష్ట్రాల సరిహద్దు పోలీసు సిబ్బంది ఎన్నికల నియమావళిపై శిక్షణ కల్పించనున్నట్లు తెలిపారు. సరిహద్దు ప్రాంతాల గుండా వచ్చే సమాచారంతోనే అక్రమ మార్గాల గుండా వచ్చే మద్యం, నగదు, ఇతర వాటిని అడ్డుకోవచ్చన్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని పర్యవేక్షిస్తూ అవసరమైన మార్గదర్శనం చేసేందుకు మూడు అంచెల్లో అధికారులకు బాధ్యతలను అప్పగించాలన్నారు. మావోయిస్టులను జిల్లాలోనికి రానివ్వకుండా సరిహద్దు ప్రాంతంలో నిరంతరం కూంబింగ్ చేస్తూ మావోయిస్టు యాక్షన్ టీంలను నిలువరించే వ్యూహం రచించాలని సూచించారు. నిజామాబాద్ సీపీ కల్మేశ్వర్ సింగినవార్, నాందేడ్ ఎస్పీ శ్రీకృష్ణ కొకటే, కామారెడ్డి ఎస్పీ సింధుశర్మ,ఆదిలాబాద్ ఎస్పీ శ్రీ గౌష్‌ఆలం, భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, ముథోల్ సీఐ మల్లేష్, స్పెషల్ బ్రాంచి సీఐ శ్రీనివాస్ ఉన్నారు.

హామీల అమలుపై నిలదీయాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు నరేశ్

- బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు కొప్పుల నరేశ్

ఖానాపూర్, ఫిబ్రవరి 5: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలును బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిలదీయాలని బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు కొప్పుల నరేశ్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలో ప్రెస్‌భవన్‌లో మండల స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కి ప్రతిపక్ష పార్టీగా ఉంటూ పథకాల అమలును ఎండగట్టాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి చేసిన హామీల్లో రైతు రుణమాఫీ, కల్యాణమస్తు కింద రూ. లక్షతో పాటు తులం బంగారం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, రైతు బంధుపై నిలదీయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆగడాలను పర్యవేక్షిస్తూ జిల్లా, రాష్ట్ర నాయకుల దృష్టికి తీసుకురావాలన్నారు. బీఆర్ఎస్‌కి గెలుపోటములు కొత్తకాదని, ప్రజలు మార్పు కావాలని కాంగ్రెస్‌ని గెలిపించి ఇప్పుడు బాధపడుతున్నారని వివరించారు. కార్యకర్తలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, ఏ కష్టం వచ్చినా అధైర్యపడొద్దని సూచించారు. నాయకులు గజేందర్, రాజరెడ్డి, వెంకటప్పయ్య, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లను వినియోగించుకోవాలి

సముందర్‌పల్లిలో మరుగుదొడ్ల వాడకంపై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో

దిలావర్‌పూర్ ఫిబ్రవరి 5: ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన వ్యక్తి గత మరుగుదొడ్లను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎంపీడీవో మోహన్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని సముందర్‌పల్లిలో వ్యక్తి గత మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన సదస్సును నిర్వహించారు. అనంతరం గ్రామంలో వ్యక్తి గత మరుగుదొడ్లు నిర్మించుకున్న వారి ఇంటికి వెళ్లి వాటిని వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం మరుగుదొడ్డి నిర్మించుకోని బిల్లులు రాని వారిని జియో ట్యాగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యక్తి గత మరుదొడ్లను వినియోగించుకోవడం వల్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని, వ్యాధులు ప్రబలకుండా ఉంటుందన్నారు. మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో 92 మంది లబ్ధిదారులకు వారి ఖాతాల్లో ప్రభుత్వం త్వరలోనే రూ. 12వేల చొప్పున బిల్లులను జమ చేస్తుందని తెలిపారు. ఈజీఎస్ ఏపీవో దివ్యారెడ్డి, పంచాయతీ కార్యదర్శి జి, మోహన స్థానిక నాయకులున్నారు.

ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలి

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 5 : రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లను వెంటనే చేపట్టాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వెంకట్ అన్నారు. సోమవారం నిర్మల్ జిల్లాలో ఉపాధ్యాయ సంఘ సభ్యత్వాన్ని నిర్వహించారు. ప్రభుత్వం మూడు డీఏలు, పీఆర్‌సీని వెంటనే ప్రకటించి, సీపీఎస్ హామీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు దాసరి శంకర్, పెంట అశోక్, వేణు, రాందాస్ తదితరులు ఉన్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 5 : బెల్లంపల్లిలో ఆదివారం నిర్వహించిన జాతీయ స్థాయి యోగా పోటీల్లో నిర్మల్ జిల్లాకు చెందిన పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొని జాతీయ స్థాయిలో రాణించారని యోగా శిక్షకురాలు అన్నపూర్ణ-చంద్రశేఖర్ అన్నారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను సోమవారం నటరాజ్ నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులకు నిర్మల్ మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు. ఈపోటీల్లో విద్యార్థులు నాలుగు బంగారు పతకాలు, మూడు వెండి పతకాలు, ఎనిమిది కాంస్య పతకాలు సాధించారని భవిష్యత్తుల్లో మరింత రాణించాలన్నారు. కార్యక్రమంలో సుమిత్ మదుల్కర్ తదితరులు ఉన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న అందెశ్రీ

బాసర, ఫిబ్రవరి 5 : బాసర సరస్వతీ అమ్మవారిని సోమవారం గేయ రచయిత అందెశ్రీ దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనను అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి అశీస్సులతో తాను రాసిన జయ జయహే తెలంగాణ పాట రాష్ట్రీయ గీతంగా ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు.

ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఎంపీపీ

భైంసా, ఫిబ్రవరి, 5 : పట్టణంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను సోమవారం ఎంపీపీ అబ్దుల్ రజాక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. విద్యారంగ అభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. పదో తరగతిలో విద్యార్థులు మంచి మార్కులు సాధించేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన వెంట నాయకులు సోలంకి భీంరావు, శంకర్, తదితరులు ఉన్నారు.

వీధి కుక్కల దాడిలో పలువురికి గాయాలు

కుంటాల, ఫిబ్రవరి, 5 : మండలంలోని ఓలా, సూర్యపూర్, కుంటాల తదితర గ్రామాల్లో సోమవారం వీధి కుక్కలు స్వైర్య విహారం చేశాయి. రోడ్డుపై వెళ్తున్న పలువురిని కుక్క కాటు వేసినట్టు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఒకరిని నిర్మల్‌లోని ఆసుపత్రికి తీసుకెళ్లగా మరికొందరు స్థానికంగా ప్రథమ చికిత్స తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు అప్రమత్తమయ్యారు. గ్రామాల్లో వీధి కుక్కలు అధిక సంఖ్యలో ఉన్నాయని వాటిని కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సాయిబాబా ఆలయ వార్షికోత్సవాలు ప్రారంభం

ఖానాపూర్, ఫిబ్రవరి 5: ఖానాపూర్ పట్టణంలోని శ్రీవీరాంజనేయ శివసాయి సమాజ్ ప్రాంగణలో ఉన్న సాయిబాబా ఆలయంలో 27వ వార్షికోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఆలయంలోని ధ్వజారోహణ, శ్రీసాయి సచ్చరిత్ర పారాయణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు రామోజుల రామకృష్ణ పూజలు చేసి పారాయణాన్ని ప్రారంభించారు. వారంపాటు పారాయణం కొనసాగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సుమారు 200ల మంది భక్తులు నియమనిష్టలతో బాబా పారాయణం చేస్తారని పూజాల్లో పాల్గొన్న భక్తులకు నిత్య అన్నదానం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు అంకం రాజేందర్, ప్రదీప్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్విజ్ పోటీల్లో ప్రతిభ

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 5 : మహారాష్ట్రలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్విజ్ పోటీల్లో నిర్మల్ పట్టణంలోని మహ్మదీయ ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థులు మదిహ మహీన్, అర్ఫియా ఫర్వీన్, ఆలీష మోహ్రోజ్‌లు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానం, ద్వితీయ స్థానం మహ్మదీయ ఉర్దూ మీడియం విద్యార్థులు ద్వితీయ స్థానం దక్కించుకున్నారని ప్రిన్సిపాల్ ఎహ్తిషాముద్దీన్ తెలిపారు.

● షూటింగ్ బాల్ పోటీల్లో..

సోన్, ఫిబ్రవరి 5: ఆంధ్రప్రదేశ్‌లోని చిరాలలో జరిగిన జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో నిర్మల్ మండలంలోని ముజ్గి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధీర్‌కుమార్ తెలిపారు. పాఠశాలలో చదువుతున్న మున్నా, పొలాస మధుకర్, బాలుర జూనియర్ విభాగంలో కాంస్య పతకాన్ని సాధించగా పిండి సహస్ర, వైష్ణవి, బాలికల జూనియర్ విభాగంలో రజిత పతకం సాధించినట్లు తెలిపారు.

రవీంద్రనగర్‌తండాలో వైద్యశిబిరం

సారంగాపూర్, ఫిబ్రవరి 5: మండలంలోని రవీంద్రనగర్‌తండాలో సోమవారం నిర్మల్ ప్రియ నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్లు నాగరాజు, పల్లవిలు మాట్లాడుతూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు రావని సూచించారు. అనంతరం గ్రామంలోని 150 మంది పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఇందులో మాజీ సర్పంచ్ నందిని, మాజీ ఉపసర్పంచ్ శంకర్, నాయకులు దీలీప్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజా ధనాన్ని కార్పొరేటర్లకు పంచిపెడుతున్న కేంద్రం

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 5: దేశంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రజాధనాన్ని కార్పొరేటర్లకు పంచే విధంగా చట్టాలను తీసుకొచ్చి అసంఘటిత కార్మికులకు అన్యాయం చేస్తున్నదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కిషన్‌కుమార్ అన్నారు. ఈనెల 16న దేశవ్యాప్తంగా నిర్వహించే గ్రామీణ సడక్ బంద్ కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు పోశెట్టి, నరేందర్‌గౌడ్, శంకర్, ఆనందం, జ

సమస్యల పరిష్కారం వేగవంతం చేయాలి

నర్సాపూర్ జీ, ఫిబ్రవరి 5: మండల కేంద్రంలోని కాలువ భూముల్లో వాస్తవాలను దాచి నాలా అనుమతులను మంజూరు చేసిన సర్వేయర్, గిర్దావర్, తహసీల్దార్‌లపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కార్యాలయంలో గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. గత సోమవారం ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలన్నారు. ఇందులో అప్పాల రాజ గంగుబాయి, దడికె రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఖానాపూర్ రూరల్, ఫిబ్రవరి 5: రానున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాధికారి రవీందర్ పేర్కొన్నారు. ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ ప్రభుత్వ పాఠశాలను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు రాస్తున్న టాలెంట్ పరీక్షను పరిశీలించారు. విద్యార్థులు కష్టపడి పరీక్షలకు సన్నద్ధం కావలన్నారు. పదో తరగతిలో మంచి ఫలితాలను పొంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో జాడి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కులగణనను స్వాగతిస్తున్నాం

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 5 : రాష్ట్ర ప్రభుత్వం కేబినేట్ సమావేశంలో కుల గణన చేస్తామ ని నిర్ణయించడం అభినందనీయమని జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు జెట్ల రాజారాం అన్నారు. సోమవారం నిర్మల్ పట్టణంలోని నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కులగణన చేయడంతో కురుమ కులంతో పాటు ఇతర కులాలు జనాభా ప్రకారం లబ్ధిపొందే అవకాశాలు ఉన్నాయన్నారు. పకడ్బందీగా కులగణన చేసి ప్రభుత్వం ఫలితాలను చూపాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జే.రాజేశ్వర్, కే.పోతన్న, పీ.శ్రీనివాస్, సట్వాజి, భో జన్న, లింగన్న, అవర్గ ముత్యం, మల్లేశ్ తదితరులు ఉన్నారు.

● బీసీ కులగణన హర్షణీయం

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 5: ప్రభుత్వం బీసి కులగణన చేయడానికి మంత్రివర్గం ఆమోదించడం అభినందనీయమని బీసీ సంక్షేమ శాఖ సంఘం అధ్యక్షుడు క్రిష్ణం రాజు తెలిపారు. ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని ఆయన కోరారు.

గ్రామీణ సడక్ బంద్‌ను జయప్రదం చేయాలి

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 5: కార్మికుల సంఘాల ఆధ్వర్యంలో 16న జరిగే పారిశ్రామిక గ్రామీణ భారత్‌బంద్‌ను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బంద్ విజయవంతంపై సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

భక్తులతో కిటకిటలాడిన రాజన్న ఆలయం

దస్తురాబాద్,ఫిబ్రవరి 5 : మండలంలోని గొడిసేర్యాల శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తులు బారులు తీరారు. భారీ సంఖ్యలో భక్తులు స్వామి దర్శనానికి రావడంతో గంటల తరబడి క్యూలో నిల్చొని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. కాగా ఆదిలాబాల్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని పలు ఆదివాసీ గొంగూడెం గ్రామాల నుంచి దాదాపు 300 మందికి పైగా నాగదేవత ప్రతిమలతో ఆలయానికి వచ్చి స్వామి వారికి, నాగ దేవత ప్రతిమలకు వారి సంప్రదాయాల ప్రకారం ప్రత్యేక పూజలు చేశారు.

కాండం తొలుచు పురుగు నివారణకు చర్యలు చేపట్టాలి

లక్ష్మణచాంద, ఫిబ్రవరి5: వరిపైరులో కాండం తొలుచే పురుగుల నుంచి వ్యవసాయ క్షేత్రాలను కాపాడుకోవాలని ఏఈవో పవిత్ర పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పీచరలోని వరిక్షేత్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె వరిపంటకు కాండం తొలుచు పురుగుల బెడద ఉధృతంగా ఉందన్నారు. రైతులు సకాలంలో వరిపైరుపై అవసరమైన క్రిమిసంహారక మందులను పిచికారీ చేయాలని సూచించారు.